విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 06, మే -2025 4 పేజీలు

పెళ్లి కాలేదని మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-కావలి : మండలంలోని ముసునూరు రాం నగర్‌కు చెందిన పొందూరు విజయమ్మకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వుంది. కుమార్తె శ్రీదేవికి, పెద్ద కుమారుడు సుబ్బానాయుడుకు వివాహమైంది. రెండో కుమారుడు విష్ణువర్ధన్‌రావు(42)కు వివాహం కాలేదు. విష్ణువర్ధన్ రావు కారు డ్రైవర్‌గా, హోల్టింగ్ డ్రైవర్‌గా పోతున్నారు. విజయమ్మకు రెండు నెలల కిందట కంటి ఆపరేషన్ చేయడంతో రెండు రోజుల కిందట జలదంకి మండలం, కర్కోరివారిపాలెంలోని తన కుమార్తె శ్రీదేవి ఇంటికి వెళ్లారు. 4వ తేదీ రాత్రి 8 గంటలకు విజయమ్మ తన చిన్నకుమారుడు విష్ణువర్ధన్ రావుకు ఫోన్ చేశారు. విష్ణువర్ధన్ రావు ఇంట్లోనే పడుకొని ఉన్నానని చెప్పారు. సోమవారం ఉదయం 8 గంటలకు విజయమ్మ తన కుమారుడు విష్ణువర్ధన్ రావుకు ఫోన్ చేయగా తీయలేదు. దీంతో అనుమానం వచ్చి తన కూతురు కుమారుడను తీసుకొని ముసునూరుకు వచ్చారు. ఇంటి తలుపుకు లోపల గడియ పెట్టి ఉంది. విజయమ్మ ఎంతసేపు తన కుమారుడిని పిలిచిన తలుపులు తీయలేదు. అనుమానం వచ్చి కిటికీలో చూడగా విష్ణువర్ధన్ రావు తన ఇంటిలోని స్లాబ్ ఇనుప హుక్కుకు కర్టను గుడ్డతో ఉరేసుకొని వేలాడుతున్నాడు. విజయమ్మ చుట్టుపక్కల వారిని పిలిపించి ఇంటి తలుపు తాళం పగలగొట్టించి వేలాడుతున్న తన కుమారుడిని కిందకు దించి చూడగా అప్పటికే చనిపోయాడు. గ్యాస్టిక్ సమస్య, పెళ్లి కాలేదని మనస్తాపంతో ఉరివేసుకొని చనిపోయి ఉండవచ్చునని విజయమ్మ రిపోర్ట్ ఇవ్వగా కావలి రూరల్ ఎస్ ఐ అయిన తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కనీస వేతన బోర్డు తక్షణమే నియమించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శిశంకర్ కిషోర్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కనీస వేతన బోర్డులు తక్షణమే నియమించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు ఓఎల్‌ఎక్స్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శిశంకర్ కిషోర్లు మాట్లాడుతూ కనీస వేతనం రూ. 35000గా నిర్ణయించాలని వేతన బోర్డును తక్షణమే నియమించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం ప్రభుత్వానికి నిరసన తెలియజేశామన్నారు. ముఖ్యంగా కార్మికులు ప్రస్తుత తరుణంలో సామాన్య జీవితం గడపాలంటే వారికి కనీస వేతనం రూ.35000గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆకాశాన్ని అంటుతున్న ధరలకు అనుగుణంగా విద్య వైద్యశాస్త్ర సాంకేతికల్లో పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ఇంటి అద్దెలు తదితర అవసరాలకు అవసరమైన వేతనాలను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగా ఏఐటియూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా నెల్లూరులో కూడా జిల్లా కలెక్టర్ నిరసన తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో తక్షణం కనీస వేతన బోర్డు నియమించాలని కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరిపి తక్షణం కనీస వేతనాన్ని ప్రకటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం లోని ప్రభుత్వ శాఖలలో 12 మాసాలకు పైగా వేతనాల చెల్లింపులు బకాయిలను పెట్టారని వెంటనే ఈ బకాయిలన్నిటిని తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతినెలా ఒకటవ తేదీ చెల్లింపులు చేసే విధంగా చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

ప్రముఖ హైకోర్టు న్యాయవాది పొట్టింగి శ్రీదేవి యాదవ్ డిమాండ్

విశాలాంధ్ర-కావలి : రాష్ట్ర , దేశ రాజకీయాలలో బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం నాయకురాలు ప్రముఖ హైకోర్టు న్యాయవాది పొట్టింగి శ్రీదేవి యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ముందంజలో ఉంటేనే ఆ సామాజిక వర్గాలు అభివృద్ధి చెందుతాయని ఆమె స్పష్టం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ కులగణన చేపట్టడంతో పాటు బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. మోదీ ప్రభుత్వం అనేక సంచలన నిర్ణయాలు తీసుకుంటూ దేశాభివృద్ధికి కృషి చేస్తోందని ఆమె కొనియాడారు. ఈ నేపథ్యంలో విద్యారంగంలో ప్రస్తుతం ఉన్న 27% రిజర్వేషన్లను 46%కు పెంచాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పారిశ్రామిక రంగంలో బీసీలు అభివృద్ధి సాధించాలంటే వారికి పెద్ద మొత్తంలో వడ్డీ లేని రుణాలు అందించాలని శ్రీదేవి యాదవ్ సూచించారు. బీసీ కేటగిరీ కింద ప్రత్యేకంగా ఐదు లక్షల కోట్ల రూపాయలను బడ్జెట్ లో కేటాయించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో లబ్ధి కోసమే ప్రధాని యుద్ధ ప్రకటనలు

డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవ కుమార్ రెడ్డి విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ప్రధాని నరేంద్ర మోడీని ప్రజలు మూడుసార్లు అవకాశం ఇచ్చి గెలిపిస్తే అన్ని రంగాల్లో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరి దేవకుమార్ రెడ్డి విమర్శించారు. నెల్లూరు నగరంలోని ఇందిరా భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందుత్వ రాజకీయాలను మోడీ ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. అమరావతి కి ప్రధాని వచ్చిన లక్ష్యం నెరవేరుతుందన్న నమ్మకం తమకు లేదన్నారు. ఎన్నికలకు ముందు ఒక మాటఎన్నికల తరువాత ఒక మాట ప్రధాని నైజం అన్నారు. కులగణన అంశాన్ని మొట్టమొదట పార్లమెంటులో లేవనెత్తింది కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఈ దేశం అభివృద్ధి సాధ్యమన్నారు. పెహల్ గామ్ ఘటనలో 26 మంది చనిపోయారని ఈ ఘటనకు పాల్పడ్డ తీవ్రవాదులను నేటికీ పట్టుకోలేదని విమర్శించారు ఇది ముమ్మాటికీ కేంద్ర ఇంటలిజెన్స్ వైఫల్యమని దేవకుమార్ రెడ్డి విమర్శించారు. రానున్న కాలంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు ఉన్నాయని వీటిలో లబ్ధి పొందేందుకే పాకిస్తాన్తో యుద్ధం అంటూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రధాని మోడీ చేసింది ఏమీ లేదని చెంబుడు నీళ్లు, మట్టి,చాక్లెట్ తో సరి పెడుతున్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొని వస్తానని ప్రతి ఒక్కరి అకౌంట్లో కోట్ల రూపాయలు వేస్తానని చెప్పిన ప్రధాన నరేంద్ర మోడీ నేడు మాట తప్పారన్నారు. వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకొని బ్యాంకులకు కట్టకుండా అనేకమంది పరారయ్యారని వారిని అరెస్టు చేయడంలో మోడీ వైఫల్యం చెందారన్నారు. యువతకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కనీసం నెరవేర్చలేదన్నారు. ఈనెల 13న పిసిసి అధ్యక్షురాలు షర్మిల నెల్లూరు జిల్లా పర్యటనకు ఇచ్చేస్తున్నారని దానికి సంబంధించి పూర్తి షెడ్యూల్ను త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఉడతా వెంకట్రావు,శ్రీనివాసులు రెడ్డి, బాల సుధాకర్,మోహన్ రావు, ఎస్ కె ఫయాజ్, ఫజల్లు, తదితరులు పాల్గొన్నారు.

పైలాన్ ధ్వంసం కేసులో 12 మంది పై కేసు ..మాజీ ఎమ్మెల్యేతో సహా పలువురి పేర్లు

విశాలాంధ్ర -కావలి : అమృత పైలాన్ ధ్వంసం కేసులో నలుగురు విలేకరులను కావలి టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచగా న్యాయమూర్తి 12 రోజులు రిమాండ్ విధించగా ఆదివారం రాత్రి వారిని కావలి సబ్ జైలుకు తరలించారు. అయితే ఈ కేసులో మొత్తం 12 మందిని నిందితులుగా పోలీసులు చేర్చారు. నలుగురు విలేకరులను రిమాండ్‌కు తరలించారు. మిగతా వారికోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో మిగతా ఎనిమిది మంది దామెర్ల శ్రావణ్ కుమార్, జ్యోతి అనిల్, వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి జగదీశ్ రెడ్డి, చెన్ను ప్రసాద్ రెడ్డిలు ఉన్నట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

అమృత పైలాన్ ఏర్పాటు ఎప్పుడు..

నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్య నిధులతో అమృత పథకం క్రింద రూ.80 కోట్ల అభివృద్ధి పథకాలకు సంబంధించిన పైలాన్ శిలాఫలకాన్ని 2018లో జనవరి 8న మంత్రి నారా లోకేష్ చేతుల మీదగా మంత్రి నారాయణ, సోమిరెడ్డి,బీద సోదరులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అయితే వైసిపి ప్రభుత్వం వచ్చాక 2020 ఏప్రిల్ 11న అమృత

శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు అప్పటి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కావలి రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అయితే ఆ స్థలంలో మరుసటి రోజు ప్రెస్‌క్లబ్ నిర్మిస్తున్నట్లు, భూమి పూజకు ప్రముఖులను ఆహ్వానిస్తూ ఒక ఫ్లెక్సీను ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలో అప్పటి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి, అప్పటి జిల్లా కలెక్టర్ శేషగిరిరావు, జాయింట్ కలెక్టర్ శ్రీధర్,డిఎస్పీ దేవరకొండ ప్రసాద్, కమిషనర్ వెంకటేశ్వర్లు, తాహసీల్దార్ రామకృష్ణ ఫోటోలు కూడా ఉన్నాయి. అయితే ఆ ఫ్లెక్సీ ఏర్పాటు చేయటం దానిలో అధికారులు ఫోటోలు ఉండటం కూడా అప్పట్లో దుమారం రేపిన విషయం తెలిసిందే. అలాంటి వివాదాస్పద స్థలంలో భూమి పూజకు ఆహ్వానం పలికిన వారిపై అప్పట్లో అధికారులు చర్యలు తీసుకోకపోవటం ఆ పైలాన్ ధ్వంసంపై ఆ నాటి ప్రతిపక్ష పార్టీలు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఘోషించినా అధికారులలో ఉలుకు,పలుకు లేవని ఆ నాడు ప్రతిపక్ష పార్టీల నాయకులు బహిరంగంగానే విమర్శలు చేశారు. పైలాన్ ధ్వంసం చేసిన ప్రాంతంలో సీసీ కెమెరాలు ఉన్నాయి. అప్పట్లో ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం, బిజెపి, వామపక్ష పార్టీలు కూడా పైలాన్ ధ్వంసంపై గళమెత్తినా అప్పట్లో చర్యలు లేకపోవడం గమనార్హం.

ఇప్పుడు ఇలా...

ప్రభుత్వం వచ్చి పది నెలలు గడిచాక ఎట్టికేలకు పైలాన్ ధ్వంసం కేసు తెరమీదకు వచ్చింది. పైలాన్ ధ్వంసం కేసులో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, విలేకర్లు వైసీపీ నాయకులు ఉన్నట్లు కేసు నమోదు చేసి కొందరిని రిమాండ్‌కు తరలించారు. మరి ఆనాడు సి సి కెమారాలలో పైలాన్ ధ్వంసం చేసిన వారి ఫుటేజ్ ఉందా, లేదా.. ఉంటే అప్పటి పోలీస్ అధికారులు ఎందుకు మౌనం వహించారు,రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గారా అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ కేసులో విచారణ చేపట్టిన అధికారులు కూడా నిక్షపక్షపాతంగా చర్యలు తీసుకోవాల్సి వుంది. లేని పక్షంలో ప్రజాసంఘాల నుంచి విమర్శలు వచ్చే పరిస్థితి ఉంటుంది.

ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల (బాలురు) పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-కావలి : 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మే నెల 1వ తేది నుండి 20వ తేది వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ నరేంద్ర శ్యాం సుధాకర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో మొత్తం 172 సీట్లకు ఖాళీలు ఉన్నాయని, అందులో మూడవ తరగతికి 40 సీట్లు ఉండగా ఎస్సీ-5, ఎస్టీ -32, బిసి-2, ఓసి- 1 లెక్కన కేటాయించడం జరిగిందన్నారు. మిగిలిన 132 సీట్లలో 4 తరగతికి -35, ఐదవ తరగతికి -34, 6వ తరగతికి -29, 7వ తరగతికి -9, 8వ తరగతికి -16, 9వ తరగతికి -9 సీట్లు లెక్కన ఎస్టీ క్యాటగిరి లో ఖాళీలు ఉన్నాయన్నారు. గురుకుల పాఠశాలలో చేరదలచుకున్న వారి వార్షిక ఆదాయం సంవత్సరానికి లక్షరూపాయలకు మించరాదన్నారు. 4వ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్లలో అర్హత కలిగిన ఎస్టీ విద్యార్థులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఖాళీల సంఖ్య కంటే ఎక్కువ దరఖాస్తులు వస్తే లాటరీ పద్ధతిని అనుసరించి ఎంపిక కాబడిన విద్యార్థులకు సువర్ణ సదావకాశం కల్పించి,మట్టి నుండి మాణిక్యాలుగా తీర్చిదిద్దుతామని మరిన్ని వివరములకు కావలి పట్టణం వెంగళరావు నగర్ నందు గల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలకు సంబంధించిన ఫోన్ నెంబర్. 9440311085,9866829720 ను సంప్రదించాలన్నారు.

షాపింగ్ మాల్స్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : స్థానిక ఉదయగిరి రోడ్డుకు ఇరువైపులా నిర్మిస్తున్న మున్సిపల్ షాపింగ్ మల్స్ లను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. రోడ్డుకి ఇరువైపులా అనధికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులకు షాపింగ్ మాల్స్ నిర్మించి బాడుగకు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇక్కడ మొత్తం 360 షాపులు నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.దీనివల్ల మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందన్నారు.

సాగరంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

విశాలాంధ్ర-అనంతసాగరం : మండల కేంద్రమైన అనంతసాగరంలోని సబ్ స్టేషన్ ఎదురు వీధిలో సాగరం చెరువు నీటి సంఘం అధ్యక్షులు రాపూరు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యను ఎన్డీబీసీసీ చైర్మన్ మెటుకూరు ధనుంజయ రెడ్డి సోమశిల ప్రాజెక్టు ఉత్తర కాలవ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మెటుకూరు కృష్ణారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లగా వారు స్పందించి దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన మంత్రి ఆనం ఆదేశించారు. మంత్రి ఆనం ఆదేశాలతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేశారు. కాలనీ సమస్యను పరిష్కరించిన నేతలందరికీ స్థానిక కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి హుండీ ఆదాయం రూ. 45, 88,233

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం హుండీ ఆదాయం రూ. 45, 88,233 వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్, కార్యానిర్వాహణాధి కారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలిపారు.ఆలయంలో మార్చి 27వ తేది నుండి మే 5వ తేది వరకు 38 రోజులకు సోమవారం హుండీ ఆదాయాన్ని లెక్కించారన్నారు.స్వామి, అమ్మవారి ఆంజనేయ స్వామి ఆలయంలోని హుండీలను లెక్కించినట్లు తెలిపారు. మిక్స్ బంగారు ఆభరణాలు 000.089.000 గ్రాములు, వెండి ఆభరణాలు 002.100.000 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ 1 డాలర్ -50, యుఎస్ఎ 5 డాలర్లు-5,యుఎస్ఎ 10డాలర్లు- 1,యుఎస్ఎ100 డాలర్లు-10, కువైట్ 1/4 దినార్లు -4,కువైట్ 1 దినా ర్లు- 1 వచ్చాయన్నారు.హుండీ లెక్కింపు కార్యక్రమం కార్య నిర్వహణ అధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి నేతృత్వంలో ప్రధాన అర్చకులు, పెంచలకోన ఔట్ పోస్ట్ పోలీస్‌లు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. హుండీ లెక్కింపునకు పర్యవేక్షణ నిమిత్తం నెల్లూరు జిల్లా పస్ట్ గ్రేడ్ ఈఓ పి కవిత హాజరయ్యారు. హుండీల ద్వారా వచ్చిన మొత్తాన్ని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పెంచలకోన బ్రాంచ్‌నకు జమచేశారని ఈఓ తెలిపారు.

కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి-ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అఖిల భారత విద్యార్థి సమాఖ్య నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో స్పందనలో జిల్లా డిఆర్ఓకి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యాసంస్థలు ముందస్తుగా అడ్మిషన్లు చేస్తున్నారని తెలిపారు,ఇప్పటికే అనేకసార్లు జిల్లా విద్యా శాఖ అధికారి డీఈఓ, ఆర్ఐఓకి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని వినతి పత్రంరూపంలో తెలియజేసిన ఇంతవరకు ఒక విద్యాసంస్థల పైన కూడా చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు, అడ్మిషన్లతో పాటు మరోవైపు విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలను వేల రూపాయలకు అమ్ముతూ తల్లితండ్రులను మోసంచేస్తున్నారని మండిపడ్డారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యాసంస్థల పేరుతో ముద్రించినపుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ పుస్తకాలు యూనిఫాము షూ, టై బెల్ట్ రకరకాల వస్తువులు విద్యాసంస్థలలో వేల రూపాయలకు అమ్ముతున్నారన్నారు.ఒక విద్యాసంస్థలతో అనుమతి తీసుకొనిరెండు మూడు విద్యాసంస్థలు నడుపుతున్నారని తెలిపారు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సెలవు దినాలలో ఫస్ట్ ఇయర్ పూర్తిచేసుకున్న వారికి సెకండియర్ తరగతులు నిర్వహిస్తున్న ఆర్ఐఓ వారిపైన ఏం మాత్రం చర్యలు తీసుకోకుండా ఉన్నారని పేర్కొన్నారు. తక్షణమే కళాశాలలో నిర్వహిస్తున్న వాటిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు, జిల్లాలో ఆర్ఐఓ డీఈవో స్పందించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థల పైన ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు పాటించకుండా లక్షల రూపాయలు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామనిఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కిషోర్,నగర ఉపాధ్యక్షులు సుధీర్, సిద్దు కోశాధికారి మౌళి పాల్గొన్నారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

విశాలాంధ్ర -మనుబోలు: స్థానిక మనుబోరు పిడూర్ రోడ్ లో చన్ను బాలకృష్ణారెడ్డి రవణమ్మ దంపతులు చిన్న బంకు పెట్టుకుని నివాసం ఉంటున్నారు. ఈ సాయంత్రం ఇద్దరు యువకులు మోటార్ సైకిల్ పై వచ్చి అంగట్లో ఏదో కావాలని అడగగా ఆమె ఇచ్చే ప్రయత్నంలో ఉండగా ఆమె మెడలో బంగారు గొలుసు లాక్కొని ఒక్కసారిగా పరారయ్యారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్సై చర్యలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు హైవేపై రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్సై శివ రాకేష్ సోమవారం చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సుమారు 20 జంక్షన్ లలో సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. బద్దెవోలు రోడ్డు మనుబోలు జంక్షన్ కాగితాల్పూర్ రోడ్డు, కోండూరు సత్రం పోర్ట్ రోడ్డు వీరంపల్లి క్రాస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో బోర్డులను ఏర్పాటు చేశారు. వాహన చోదకులు మితిమీరిన వేగంతో వెళ్లకుండా నిబంధనలు పాటించి ప్రయాణాలు సాగించాలని కోరారు. ముఖ్యంగా రోడ్డు దాటి సమయంలో ఇండికేటర్లు వేసి ప్రజలు ఇరువైపులా చూసి దాటాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టామని ఎస్సై తెలిపారు. ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మాపొలాలకు దారి చూపించండి

విశాలాంధ్ర- కందుకూరు: గుడ్లూరు మండలం పూరేటిపల్లి గ్రామ రైతులు తమ పొలాలకు వెళ్ళేందుకు వీలు లేకుండా దారి మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ పొలాలకు దారి చూపించండి అంటూ గనిపినేని వెంకటేశ్వర్లు అనే రైతు సిపిఐ ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజకు సోమవారం ప్రజా ఫిర్యాదుల వేదికలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూరేటిపల్లి గ్రామ సర్వేనెంబర్‌లో 283 పొలంలో నుండిపై ఎత్తున ఉన్న రైతులు పండించిన పంటను వారి పొలం లోని దారి గుండా రహదారి మీదకు తీసుకొచ్చేవారు అని, అయితే 283 సర్వే నెంబర్లు భూమిని ఒంగోలుకు చెందిన మాలకొండయ్య కొనుగోలు చేయడం ద్వారా ఆ భూమిలో ఉన్న రాకపోకల దారికి కంచి వేయడంతో పై ఎత్తున ఉన్న రైతులు పంటను రహదారి మీదకు తీసుకురాటానికి ఇబ్బందిగా ఉందని అన్నారు. ఆదివారం రాత్రి గాలితో కూడిన వర్షం రావడంతో పత్తి రైతులు తీవ్ర ఆందోళనకు గురి అయ్యారని ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు రోడ్డును చూపించవలసిందిగా కోరుతున్నామని ఆయన అన్నారు. గత 40 రోజుల కిందట సబ్ కలెక్టర్ ఇదే విషయమై అర్జీ ఇవ్వటం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా సబ్ కలెక్టర్ స్పందించి మా సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

అక్రమ మైనింగ్ దోపిడీలో కాకాణి, అనిల్ తోడు దొంగలే :బీద రవిచంద్ర

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అక్రమ మైనింగ్ దోపిడీలో కాకాణి, అనిల్ తోడు దొంగలేనని ఎమ్మెల్సీ,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదరవిచంద్ర విమర్శించారు. టీడీపీ నెల్లూరు జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాకాణి పై పెట్టిన అక్రమ కేసులకు, కూటమి వేధింపులకు భయపడం, వెనుకడుగు వేయమని నిన్నటి రోజున మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఆయనలోని అభద్రతాభావనను స్పష్టం చేస్తున్నాయన్నారు. కాకాణి పై కేసులు పెట్టింది ఎవరు అనిల్? కాకాణి అక్రమ మైనింగ్‌పై నాటి వైసీపీ ప్రభుత్వం, జిల్లా అధికారులు చోద్యం చూస్తూ చేతులు ముడుచుకుంటే సోమిరెడ్డి ఫిర్యాదుతో జోక్యం చేసుకుంది కేంద్ర మైనింగ్ శాఖ కాదా? నాటి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జవహర్ రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీల నుండి కేంద్ర మైనింగ్ శాఖ సమాచారం తెప్పించుకుని కాకాణి అక్రమ మైనింగ్ చేస్తున్నారని నిర్ధారించుకున్న మాట వాస్తవం కాదా? వైసీపీ ప్రభుత్వం లో ఏనాడైనా మైనింగ్ వ్యాపారులు కోర్టుకు వెళ్ళారా అని ప్రశ్నించిన అనిల్.....మీ ప్రభుత్వంలో జరిగిన దౌర్జన్యం గురించి మేము చెప్పాలా? గజగజా వనకడం తప్ప కోర్టు మెట్లు ఎక్కే ధైర్యం ఉందా అన్నారు. నాడు వ్యాపారులకు ?నా మైన్ లోకి చొరబడి అక్రమంగా మైనింగ్ తవ్వుకుంటున్నారని, అమ్ముకుంటున్నారని రుస్తుం మైన్స్ వారు కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెస్తే నాటి ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ పట్టించుకున్నారా?తోడేరులోని 5 ప్రాంతాలలో మాజీ మంత్రి కాకాణి అక్రమంగా మైనింగ్‌ను త్రవ్వి, తన మైన్స్‌లో తెచ్చిపోసి, వారిది నాది అంతా కలిపి అమ్ముకుంటున్నారని రుస్తుం యాజమాన్యం గగ్గోలు పెడితే సీఎం, చీఫ్ సెక్రటరీ, డీజీపీ కార్యాలయాలు నాడు స్పందించాయా? అన్నారు.అక్రమ మైనింగ్ చేసున్న చిత్రాలు,14 ప్రొక్లయిన్లు, 30 డంపర్‌లు, గౌడన్ల నిండా ఉన్న జిలెటిన్ స్టిక్స్‌ను వీడియోలు తీసి కేంద్ర మైనింగ్ సెక్రటరీకి పంపితే తప్ప నాడు అక్రమ మైనింగ్ ఆగలేదన్నారు. 5 ఏళ్ల పాటు సోమిరెడ్డి మొదలుకొని క్రింది స్థాయి కార్యకర్త వరకు అక్రమ కేసులతో వేధించడమే కాక అక్రమ మైనింగ్, ఆరాచకాలు, దౌర్జన్యాలు చేసిన కాకాణి పై కేసులు పెట్టక

జై కొట్టాలా అనిల్ ? విపిఆర్ తండ్రి వేమిరెడ్డి కోటారెడ్డి 50 ఏళ్ల క్రితం నుండే మైనింగ్ వ్యాపారంలో ఉన్నారు.బత్తనపల్లి,అమ్మవారి పాలెం, బాలదుర్గ గని,బాటాగని,జానకి రామ్ తదితర మైన్‌లు నిర్వహించారు. ఆఫ్రికా, ఇండోనేషియాతో సహా ప్రపంచవ్యాప్తంగా మైనింగ్ వ్యాపారం చేసిన చరిత్ర విపిఆర్ కుటుంబానిది. జగన్ తాత రాజారెడ్డికి మైన్స్ అమ్మిన కుటుంబం విపిఆర్ ది. లక్ష్మి క్వాడ్జ్ కంపెనీ విపిఆర్ దేనన్నారు. స్థానికంగా దొరికే వనరులఆధారంగా చట్టపరమైన అనుమతులతో కంపెనీ పెట్టడం నేరమేమి కాదే! కేంద్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనను ప్రోత్సహిస్తోంది.సెమీ కండక్టర్స్, సోలార్ ప్యానెల్స్,ట్యూబ్స్అవసరం అవుతున్నాయి. కేంద్ర ప్రోత్సాహం తీసుకుని, ఇక్కడ దొరికే వనరులను ఉపయోగించుకుని, కోట్లాది రూపాయల పెట్టుబడులు వెచ్చించి పరిశ్రమ స్థాపన కు పూనుకుంటే తొలి దశలోనే కుట్ర పూరితంగా అడ్డుకోవడం, అర్థ రహిత విమర్శలు చేయడం అనిల్ కే చెల్లింది.అక్రమ మైనింగ్ పేరిట చైనాలో చెత్త చెదారం డంప్ చేసి, ఏపీలో మైనింగ్ వ్యాపారాన్ని గందరగోళం కు గురి చేసిన కాకాణి, అనిల్‌లు కూటమి ప్రభుత్వం పై విపిఆర్ పై విమర్శలు చేయడం సరికాదన్నారు.ఈ సమా వేశంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి,సీనియర్ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి , తాళ్ళపాక అనురాధ ,కొండూరు పాలిశెట్టి ,మల్లిశెట్టి వెంకటేశ్వర్లు, పనబాక భూలక్ష్మి, అమృల్లా,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కోవూరు ఏఐవైఎఫ్ నూతన శాఖ ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కోవూరు పెళ్లకూరు రామచంద్రారెడ్డి కాలనీలో 14 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్న తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులుగా డి దిలీప్ కుమార్.పి మీరాముద్దీన్‌ను ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శిషేక్ మున్న మాట్లాడుతూ కోవూరు నుండి సంతపేట సిపిఐ ఆఫీస్‌కి వచ్చి కొంతమంది యువకులు చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా దేశ సమస్యల పట్ల ఎప్పుడు అఖిలభారత యువజన సమైక్య ప్రశ్నించే గొంతుగా నిలబడుతుందన్నారు. ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో ఇచ్చిన హామీలు అమలు చేయక వాగ్దానాలు చేసి ఎలక్షన్లో అధికారం కోసం అనేక వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేయటం చాలాదురదృష్టంకరమన్నారు. నరేంద్ర మోడీ అధికారంలో వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలికి అధికారులు వచ్చి 12 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇప్పుడు దాకా దాని ఉసే ఎత్తకపోవడం దౌర్భాగ్యమన్నారు. రాష్ట్ర విషయానికొస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలైన ఉచిత బస్సు అమ్మ ఒడి 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు 1500 అమలులో విఫలమయ్యారన్నారు. వీటిని అమలు చేయకపోతే అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు షేక్ సందాని, షేక్ అల్లా బక్షు, అహ్మద్ భాషా, రెహమాన్, షఫీ, షానవాజ్, కరిముల్లా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా టిడిపి నాయకులు దేవరకొండ శీను ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 తేదీ జరిగిన షటిల్ టోర్నమెంట్ విజేతలకు ఆదివారం రాత్రి పట్టణంలోని సెల్ఫీ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన షటిల్ టోర్నమెంట్ విజేతలకు కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు..విజేతలుగా నిలిచిన ప్రతి ఒక్కరిని అభినందించి సెల్ఫీ పాయింట్ వద్ద విజేతలతో ఫోటో దిగారు.ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు...

ఎన్‌సిసి కేడేట్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 10 ఆంధ్ర నేవల్ యూనిట్ యన్ సి సి,నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ క్యాంపు కమాండెంట్ గణేష్ గొదం గవే అధ్యక్షతన యన్‌సిసి యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్-3 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని సరస్వతి నగర్ అక్షర విద్యాలయంలో గత ఎనిమిదిరోజులునుంచి నిర్వహింప బడుతున్నది. ఈ క్యాంపులో శారీరక వ్యాయామం,యోగాసనాలు, పెరేడ్ ట్రైనింగ్, యాంకర్ వర్క్, వెపన్ ట్రైనింగ్, నేవల్ ఓరియంటేషన్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఫైరింగ్, పర్సనాలిటీ డెవోలెప్మెంట్,షిప్ మోడలింగ్,నేవల్ ఓరియంటేషన్,సీమాఫోర్, బోట్ వర్క్,కమ్యూనికేషన్, లీడర్షిప్ తదితర విషయాలపై శిక్షణ నిచ్చారు. అంతే కాకుండా కేడేట్లకు "రహదారి భద్రత నియమాలు" అంశంపై నెల్లూరు సౌత్ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ హరికృష్ణ,రమేష్ పోలీస్ కాన్స్టేబుల్ పాల్గొని ఉపన్యసిస్తూ ప్రతి ఒక్కరు ప్రతి నిత్యం ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అప్పుడే ప్రమాదాల బారిన పడకుండా అందరం సురక్షితంగా జీవించగమని ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి వాహనాలు నడుపరాదని, లైసెన్స్, ఆర్ సి లేకుండా వాహనాలు నడుపుట నేరమని,మద్యం సేవించి వాహనాలు డ్రైవ్ చేయరాదని, పద్దెనిమిదేళ్లు నిండని వారు వాహనాలు నడుపుటకు అనర్హులని, పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు నడుపుటకు అనుమతించిరాదని, అలా అనుమతిస్తే వారు వాహనాలు వేగంగా నడిపి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, కాబట్టి తల్లిదండ్రులు, పెద్దలు పిల్లలు వాహనాలు నడిపే విషయంలో తగు

జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు, సీటు బెల్ట్ ధరించకుండా కార్లు నడుపరాదని, రోడ్లు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్స్ దగ్గర మాత్రమే రోడ్లు దాటాలని, రోడ్లుపై ఆటలు ఆడారాదని ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించారు. కేడేట్లకు స్క్వాడ్రాన్ వారీగా, డ్రిల్, ఫైరింగ్, ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల స్కిట్ పోటీలు నిర్వహించారు. ఫైరింగ్ కంపిటీషన్ లో 25 పాయింట్లకు గాను డి. లోహిత్ సాయి 24 పాయింట్లు, అఖిల్,ప్రసంహిరా 23 పాయింట్లు, తాహిర్ 22 పాయింట్లు, సుశాంత్, బతుల్ 21 పాయింట్లు, వశిష్ట 20 పాయింట్లు సాధించారు. వారిని క్యాంపు కమాండెంట్ గణేష్ గొదం గవే అభినందించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్సిసి క్యాంపు అడ్జటెంట్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు,సబ్ లెఫ్టినెంట్ మల్లికార్జున రెడ్డి,థర్డ్ ఆఫీసర్లు మస్తానయ్య, కొండారెడ్డి,విద్యా సాగర్, అరోరా,సాయి శంకరి,దివ్య, పిఐ స్టాఫ్ వైకుంఠం చీఫ్ ఇన్స్ట్రక్టర్, పెట్టీ ఆఫీసర్లు రంజన్, లోకేష్, లక్ష్మణ్, దీపక్,వెంకటేష్, రమణారావు, నవీన్, ఈశ్వర రావు,వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన 600 మంది ఎన్ సి సి కేడేట్లు పాల్గొన్నారు.

బొయిన చిన్నయ్య అంత్యక్రియలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని బొజ్జనపల్లి పంచాయతీ పరిధిలోని రావిగుంటపల్లి గ్రామంలో ఆదివారం కురిసిన అకాల వర్షానికి పిడుగుపాటుకు గురై మృతి చెందిన తాటి బొయిన రామస్వామి కుమారుడుతాటిబోయిన చిన్నయ్య కుటుంబాన్ని రాపూరు మండల ముదిరాజు సంఘం నాయకులు పరామర్శించి, చిన్నయ్య అంత్యక్రియలకువారి కుటుంబ సభ్యులకు రూ.14000 ఆర్థిక సహాయం అందజేశారు.

సోమశిల అదనపు హెడ్ రెగ్యులేటర్‌ను సేఫ్టీ అధికారు లపర్యవేక్షణలోనిర్మించాలి

విశాలాంధ్ర-రాపూరు: సోమశిల ఆద నపు హెడ్ రెగ్యులేటర్‌ను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు పర్వేక్షణ లో నిర్మించాలనిబిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ సోమశిల ప్రాజెక్టు పర్యవేక్షణ అధికారి వెంకటరమణారెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమశిల బికండలేరు వరద కాలువను 12 వేల క్యూసెక్కుల నుండి 24 వేల క్యూసెక్కులకు విస్తరణ చేస్తున్నారు. సోమశిల నుండి 24 వేల క్యూసెక్కుల నీటి విడుదల కొరకు నూతన హెడ్ రెగ్యులేటర్ నిర్మించాల్సి ఉంది. హెడ్ రెగ్యులేటర్ నిర్మాణా విధానం ఖరారు కాకుండానే వరదకాలవ విస్తరణకు వందల కోట్లు ఖర్చు చేశారు. పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణలో నూతన హెడ్ రెగ్యులేటర్‌కు స్థలం ఉన్నందున సులభంగా నిర్మించారు. సోమశిల డ్యాంలో అలాంటి పరిస్థితి లేదు.సోమశిల డ్యాం ప్రాజెక్ట్ రిపోర్టులో పవర్ హౌస్ లేదు.సోమశిల డ్యామ్ పూర్తి అయిన10 సంవత్సరాల తర్వాత పవర్ హౌస్ నిర్మించారు. ఆ సమయంలో బ్లాస్టింగ్ వలన డ్యాంలో కెమికల్ ట్రీట్మెంట్ జరిగిన విషయం పరిగణలోకి తీసుకోవాలి. నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారుల నివేదికను అనుసరిస్తూ నిర్మాణం చేపట్టాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో పోట్లూరు శ్రీనివాసులు.నరాలసుబ్బారెడ్డి. రఘురామయ్య. రత్నం నాయుడు. నాగలక్ష్మి.పద్మావ తి. శిరీష. నారాయణ ఏవి సుబ్బయ్య, కళ్ళు భాస్కర్. ప్రభాకర్. తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి

విశాలాంధ్ర-ఉదయగిరి : ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని , అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తి ఒకేలా ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండు చేస్తూ ఏపీటీఎఫ్ ఉద్యమిస్తోందని ఆ శాఖ నెల్లూరు జిల్లా (గౌరవ)అధ్యక్షులు పి.తిరుపతి రెడ్డి ప్రకటించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ ఇచ్చిన దశలవారీ ఉద్యమంలో భాగంగా సోమవారం పాత తాలుక కేంద్రమైన ఉదయగిరిలో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో అసంబద్ధ విధానాలు వెంటనే సరిచేయాలని కోరారు. 12వ పీఆర్సీ కమిషన్ వెంటనే నియమించి ఐ.ఆర్. 30 శాతం ప్రకటించాలని నినాదాలిచ్చారు. అనంతరం స్థానిక తహసిల్దారుకు మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమ%శీ%లో జిల్లా శాఖ నాయకులు డి.మాల్యాద్రి , ఎండీ.ఖాజా, ఎస్. ఓబులేసు ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు, సీతారాంపురం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షబ్బీర్, నాగేశ్వరరావు, రమేష్, మాధవరాజు, మాల్యాద్రి, బాలకృష్ణ, రామసుధాకర్, సురేష్ బాబులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి అండగా నిలిచిన సంయుక్త సేవా సంస్థ

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణంలోని సంకులవారి తోటకు చెందిన సాయి ప్రియ కావలిలో ఓ కాలేజీలో ఎం సి ఎ చదువుకుంది. గత ప్రభుత్వం వీరికి ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం కారణంగా చదువు పూర్తి అయినా కూడా కాలేజీలో కట్టాల్సిన లక్ష రూపాయలు ఫీజును చెల్లించలేక తన ఎం సి ఎ,ఇంటర్,పదవ తరగతి ఒరిజినల్ సర్టికెట్స్ కాలేజీలోనే ఉండిపోయాయి. సాయి ప్రియ చిన్న వయసులోనే తండ్రిని కోల్పోవడం జరిగింది.తల్లి బట్టలు కుట్టి ఎం సి ఎ వరకు చదివించింది. గత కొంత కాలంగా సాయి ప్రియ తల్లి అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితం కావటంతో ఫీజు కట్టి సర్టిఫికెట్స్ తెచ్చుకోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తరుణంలో సంయుక్త సేవా సంస్థ ద్వారా ఆమె కట్టాల్సిన ఫీజును కట్టి సర్టిఫికెట్స్‌ని తీసుకోని వచ్చి నేడు సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సబ్ ఇన్స్పెక్టర్ ఒట్టూరు శ్రీనివాసులు, పిఐ జాఫర్ ఖాన్, ఎంవిఎన్ ప్రసాద రావు, షేక్ ఖాధర్ బాషా, నాట్య గురువు గంగపట్నం లిఖిత, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర సమక్షంలో సాయి ప్రియకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా నేటి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఒట్టూరు శ్రీనివాసులు మాట్లాడుతూ సాయి ప్రియ గురించి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తెలియజేసిన వెంటనే స్పందించిన సహాయం అందజేసిన ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు జయచంద్ర నాయుడు, డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి ఉషారాణి దంపతులకు, డాక్టర్ బి వెంకటేశ్వర బాబు - డాక్టర్ బి రాధ దంపతులకు,ఎం చంద్రశేఖర్ ,గంగపట్నం లిఖిత, నేలపాటి వెంకటరమేష్,లంకపల్లి శ్రీనివాస రావు, గంధం ప్రసన్నాంజనేయులు, అళహరి రామకృష్ణ,కె శ్రీనివాసరావు -లలిత దంపతులకు, ఎం వి ఎన్ ప్రసాద రావు, పోలిశెట్టి శ్రీనివాసులు,గుప్త దాతకు, యమ్ క్రిష్ణ కిశోర్,శాంతి వర్ధన్,జి కళ్యాణి,విశాలాక్ష్మి,సంయుక్త సేవా సంస్థ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. తాను కూడా తన తండ్రి పేరుతో రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు ముఖ్యంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను, బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం చంద్రశేఖర్‌లను, పెద్ద మొత్తంలో 10 రూ ఆర్థిక

సహాయాన్ని అందజేసిన వేలూరు జయచంద్ర నాయుడుని ప్రత్యేకంగా అభినందించారు. లక్ష రూపాయలు కట్టాల్సిన ఫీజును 40 వేలు కట్టి సర్టిఫికెట్స్‌ని తీసుకోని వెళ్ళే విధంగా మాట్లాడిన చంద్రశేఖర్‌ని కొనియాడారు. సాయి ప్రియ మంచి ఉద్యోగం చూసుకోని తన తల్లికి అండగా నిలవాలని కోరారు. తాను కూడా ఈ సంస్థ సభ్యులుగా ఉంటూ పేదలకు సేవందించడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని,చదువే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని తెలిపారు. తాను,తన కుటుంబం మొత్తం కేవలం విద్య ద్వారానే ప్రయోజకులం అయ్యామని తెలిపారు. సంస్థ సభ్యులు పి ఐ జాఫర్ ఖాన్, ఎం వి ఎన్ ప్రసాద రావు, షేక్ ఖాధర్ బాషా లు మాట్లాడుతూ సాయి ప్రియ మంచి ఉద్యోగం చూసుకొని తన కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. అలాగే సాయి ప్రియకు సహాయం అందజేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఒట్టూరు శ్రీనివాసులుని సంయుక్త సేవా సంస్థ ద్వారా ఘనంగా సన్మానించడం జరిగింది. సాయి ప్రియ మాట్లాడుతూ తన పరిస్థితిని తెలుసుకున్న సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర వారి యొక్క సంస్థ సభ్యులు అందరి సహకారంతో తనకు సహాయం అందజేసి సర్టిఫికెట్స్ ఇప్పించడం సంతోషంగా ఉందని తెలిపారు. తనకు సహాయం అందజేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మధు వృద్ధాశ్రమం పరిశీలన

విశాలాంధ్ర-కావలి :గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాష ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు...ఇటీవల ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దామా మధుసూదన్‌రావు ఏలూరుపాడులో ప్రారంభించిన మధు వృద్ధా శ్రమాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులు, ఆశ్రమ నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు.ఆశ్రమంలో ఉన్న వారితో ముచ్చటించి వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఆశ్రమము నిర్వహించు విధానంలో పూర్తి సంతృప్తి వ్యక్త పరచడమైనది. గౌరవ అధ్యక్షులు షేక్. బాష,వివిధ స్వచ్ఛంద సంస్థల నాయకులు ప్రశంగిస్తూ దామ మధుసూదన్ రావు ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ ను ప్రారంభించి, ఎన్నో సామాజిక సేవాకార్యక్రమములు అంకిత భావముతో నిర్వహిస్తున్నారని లిప్రతిరోజు ఒక నిరుపేదకు, కడుపు నింపాలని, ఆపదలో ఉన్న వారికి తగు సహాయం చేయాలనే మంచి దృక్పథంతో విధులు నిర్వహిస్తున్నారని, వృద్ధాశ్రమము నకు విజయలక్ష్మి కేర్ టేకర్ ను నియమించి సేవా దృక్పథంతో బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. దామ మధుసూదన్ రావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు, మరియు వృద్ధప్యంలో ఇంటి వద్ద సరైన సౌకర్యము లు లేక ఇబ్బందులు పడుతున్నారని అలాగే ఆలనా, పాలన లేక ఎన్నో కష్టాలు పడుతున్నారని, కొంతమంది అనారోగ్యం తో బాధ పడుతున్నారన్నారు. అలాంటి వారికి మా సేవలను అందించాలని మంచి దృక్పథంతో పని చేస్తున్నామని, వారిఆరోగ్యం విషయంలో కూడ నేను, నా వైద్య సహాయం కూడ అంది స్తానని, అన్ని బాధ్యతలు అంకిత భావము తో నిర్వహిస్థామని భరోసా ఇచ్చారు. మా ఆశ్రమాన్ని సందర్శించి సూచనలు, సలహాలు మనోధైర్యమును నింపిన మా అత్యంత అభిమానులు స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. బాష రత్నమ్మ ఫౌండేషన్ ఎంవీ ప్రసాద్ రావు మీకోసం సేవా సమస్త రాయపాటి దిలీప్ కుమార్, సంయుక్త సేవా సంస్థ గంగ పట్నం సురేంద్ర, హ్యాపీసేవా సంస్థ సయ్యద్ ఘని బాష జాగో సంస్థ సయ్యద్ జమీర్ తదితరులకు మా హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నామని తెలిపారు.

ప్రైవేటు పాఠశాలలలో 25 శాతం ఉచిత ప్రవేశాలు

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలలో విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12-1 సి ప్రకారం 25 శాతం పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు కల్పిం చాలని ఆయా పాఠశాలల నిర్వహకులను మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి కోరారు సోమవారం స్థానిక విద్యా వనరుల కార్యాలయంలో మాట్లాడుతూ అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటవ తరగతికి సంబంధించి 25 శాతం ఉచిత ప్రవేశాలు ఉంటాయని తెలియజేశారు. ఈ ఉచిత ప్రవేశాలకు అర్హులు ఎవరంటే ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధ్యత పిల్లలు, ఎస్సీ ఎస్టీ వర్గాలకు సంబంధించిన పిల్లలు ఆర్థికంగా వెనుకబడిన మైనారిటీ, బిసి, ఓసి పిల్లలు అర్హులని తెలియజేశారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరిక ఆదాయం 120000, పట్టణ ప్రాంతాలలో ఒక లక్ష 44 వేల రూపాయలు సంవత్సరిక ఆదాయం లోపల ఉండాలని తెలియజేశారు. గత నెల 28 నుంచి మే 15 వరకు గ్రామ వార్డు సచివాలయాల్లో, ఇంటర్నెట్ సెంటర్లలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపిక విధానం లాటరీ ద్వారా జరుగుతుందని తెలియజేశారు.

60 ఏళ్లు నిండిన మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 60 సంవత్సరాలు నిండిన మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలనికార్పొరేషన్ కార్యాలయంవద్దధర్నా నిర్వహిం చారు. నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న 60 సంవత్సరాలు నిండిన మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, వార సులకు ఉద్యోగాలు ఇవ్వాలని, చనిపోయిన కుటుంబాలకు ఎక్స్గ్రే షియా చెల్లించి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే. పెంచల నరసయ్య మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని మే 5 నుండి 7 వరకు మూడు రోజులపాటు కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 20, 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులను అర్థాం తరంగా, ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా ఇళ్లకు పంపిం చడం దుర్మార్గం. గత ప్రభుత్వం జీవో ఇచ్చిన రిటైర్మెంట్ చేయ లేదు. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వారికి ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, విధులకు హాజరైన వారికి రేపటి నుండి మీరు పనులకు రావద్దని చెప్పడం చాలా బాధాకరం. గతంలో ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా ఈ రకంగా వ్యవహరించలేదు. అర్థాంతరంగా విధులకు ఆపడం వలన చేసిన అప్పులు కట్టుకోలేక వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నారు. విధి నిర్వహణలో ఉండి చనిపోయిన కార్మికులకు ఎక్స్గ్రేషియా సక్రమంగా చెల్లించలేదు, వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వ కుండా కాలయాపన చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకి సిద్ధపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలోకొండ ప్రసాద్, సుధాకర్, ఎం. మాల కొండయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర, రూరల్ అధ్యక్షులు సునీల్, సుజాతమ్మ, ఇంజనీరింగ్ విభాగం రాష్ట్ర నాయకుడు శ్రీనివాసులు, సిహెచ్ నరసింహులు, వజ్రమ్మ, భారతితదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ఆదర్శప్రాయుడు కలికి యానాది రెడ్డి - కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడు కలికి యానాది రెడ్డి అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కలికి యానాదిరెడ్డి 19వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే కూటమి నాయకులతో కలిసి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో ఉన్న యానాది రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యానాది రెడ్డి అత్యధిక సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా చేసి ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. యానాదిరెడ్డి చేసిన సేవలను ఆయన కొనియాడారు. కావలి నుండి మొట్టమొదటిగా మంత్రి అయిన వ్యక్తి యానాదిరెడ్డి అని అన్నారు. అత్యధిక సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి నిరాడంబర జీవితాన్ని అనుభవించి, కల్మోషం లేని వ్యక్తిగా అవినీతి రహితమైనటువంటి పాలన అందించినటువంటి వ్యక్తి కలికి యానాదిరెడ్డి అని అన్నారు. దివంగత గొట్టిపాటి కొండప నాయుడు, కలికి యానాది రెడ్డి కావలి రాజకీయాల్లో ఒక ధ్రువతారలుగా వెలుగొందారన్నారు. ఏ విధంగా అయితే కావలి అభివృద్ధి కోసం కృషి చేశారో మనం కూడా అదే విధంగా ముందుకు నడవాలన్నారు. కావలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ తీసుకురావడంలో, ఉదయగిరి బ్రిడ్జ్ ని ఏర్పాటు చేయడం తదితర వ్యవహారాల్లో యానాది రెడ్డి తనకంటూ ఒక ముద్రను వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, పొట్లూరి శ్రీనివాసులు, పోతుగంటి శ్రీకాంత్, కలికి అభిమానులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

విశాలాంధ్ర-కావలి :ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏ పి టి ఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పాత తాలూకా కేంద్రాలలో నిరసన కార్యక్రమంలో భాగంగా ఈరోజు కావలి ఎమ్మార్వో ఆఫీస్ ఎదు రుగా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయుల బదిలీలు మరియు రియపోర్స్మెన్మెంట్, పిఆర్సిలో భాగంగా ఇంటీరియం రిలీఫ్ ఇవ్వడం,పెండింగ్ బకా యిలను వెంటనే విడుదల చేయాలి అనేటువంటి ప్రధాన డిమాండ్స్ సాధనలో భాగంగా ఈ నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. మండల తహసీల్దారు శ్రావణ్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ గొబ్బెల్ల కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఒక్కొక్క పాఠశాలని ఒక్కో విధంగా పరిగణలోకి తీసుకుంటూ ఉపాధ్యాయుల కేటాయింపులో అన్యాయంగా వ్యవహరిస్తూ పాఠశాల పాఠశాలకి ఒక్కొక్క నియ మాన్ని పెడుతూ ఉపాధ్యాయులను గందరగోళానికి గురిచేస్తుంది అని విమర్శించారు. జిల్లా ఉపాధ్యక్షుడు రఘునాథరెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కావలి ప్రధాన కార్యదర్శి బి మధు సూదన్ రావు ,కె రఘునాథరావు, పెంచలయ్య, రమణ కుమార్ ,సమాధి వెంకటేశ్వర్లు, కావలి టౌన్ అధ్యక్షులు లక్ష్మయ్య, రాజయ్య ,ఏ వెంకటేశ్వర్లు, ఏ జగన్నాథ్ ,ఈ సురేష్ రాజేష్ మరియు కావలి, బోగోలు, జలదంకి ,కావలి టౌన్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు ఏపీటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-కావలి: దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే వేణుగోపాల్ రెడ్డి పరామర్శించారు. కావలిలోని వారి గృహానికి చేరుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్నారని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఆయన సేవలను కావలి ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని పేర్కొన్నారు.

నిరుపేద కుటుంబాలను ఆకస్మికంగా ఖాళీ చేస్తున్న ప్రభుత్వం - పర్వతరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:గత రెండు రోజులుగా రైల్వే అధికారులు నెల్లూరు 52 వడివిజన్ బర్మా షాల్ గుంట రైల్వే ప్రాంతంలో ఉన్న అతి పేద కుటుంబాల ఇళ్లను ఖాళీ చేయమని లేదంటే 6 వ తేదీ రాత్రి జేసీబీ లతో తొలగిస్తామని అనౌన్స్ మెంట్ చేయించి హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలోచంద్రశేఖర్ రెడ్డిజిల్లా కలెక్టర్ తో, ఆర్డిఓ, కమిషనర్,లతో మాట్లాడారు. అధికారులను ఒప్పించి పేద వారికి ప్రత్యా మ్నాయం చూపే వరకు వారిని బలవంతం గా ఖాళీ చేయించ వద్దని కోరారు. కలెక్టర్ స్పందించి అందుకు అంగీకరించారు.ఈ సందర్భంగా పేదలకు ప్రత్యా మ్నాయం చూపేవరకు బాధితుల పక్షాన నిలబడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాడు తుందనిబాధితులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖరరెడ్డిమాట్లాడుతూబర్మాషాల్ గుంట రైల్వే స్థలాల్లో గత 50 సంవత్సరాలుగా 150 కుటుంబాలు కూలి పనులు చేసుకుంటూ ఈ ప్రాంతంలో జీవనం సాగిస్తు న్నాయని తెలిపారు.గతంలో టిడిపి ప్రభుత్వంలోనే వీరి ఇళ్ళను తొలగించి ఇక్కడ రైల్వే ట్రాక్ విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారని తెలిపారు.అనంతరం వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత.. వీరికి ఆరు అంకణాల ఇళ్ళ స్థలాలు కేటాయించి అందులో ఇళ్ళ నిర్మాణాలను 80 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు.అయితే అర్థాంతరంగా నిన్నటి రోజున రైల్వే అధికారులువచ్చి మీరు ఇక్కడి నుంచి ఖాళీ చేసి వెళ్ళిపోవాలి లేదంటే జెసిబి లతో మీ ఇళ్ళ ను 6 వ తేదీ సాయంత్రం కూల్చే స్తామంటూ పేదలను భయభ్రాంతులకు గురి చేయడం అన్యాయమన్నారు. నిరుపేదలను ఉన్నపలంగా ఇల్లను కూల్చేసి చేసి వెళ్ళమంటే ఎక్కడికి వెళ్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.బాధితుల విషయాన్ని జిల్లా అధికారులదృష్టికి తీసుకువెళ్లి మాట్లాడడం కూడాజరిగిందన్నారు.బాధితులకు ప్రత్యామ్నాయ ఇంటి వసతిని చూపకుండా ఖాళీ చేయాలని ఆదేశాలివ్వడం విడ్డూరమన్నారు. సాక్షాత్తుమంత్రి నారాయణ సొంతనియోజకవర్గంలోని పేదలకుఅన్యాయం జరుగుతుంటేమంత్రి ఎందుకుస్పందించడంలేదన్నారు. బాధితులకు ఒక నెల సమయం ఇచ్చి ఇళ్ల నిర్మా ణాన్ని పూర్తి చేయించాలని అప్పటి వరకు బాధితులకు టిడ్కో ఇళ్ళ ను కేటాయిం చాలని అధికారులను కోరామని అన్నారుఅందుకు అధికారులు ఒప్పుకున్నారని అన్నారు బాధితులకు న్యాయం జరిగే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాధితుల పక్షాన నిలిచి పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.